స్టెనోగ్రాఫర్‌గా చేరతారా?

ఇంటర్మీడియట్ విద్యార్హతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగావకాశం వచ్చింది. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) 1207 స్టెనోగ్రాఫర్ పోస్టుల భర్తీకి ప్రకటన జారీ చేసింది. ఆన్‌లైన్ పరీక్ష, స్కిల్ టెస్టు లతో నియామకాలు చేపడతారు. బ్యాంకు, రైల్వే ఉద్యోగాల సన్నద్ధతతో ఈ పరీక్షనూ ఎదుర్కోవచ్చు

కేంద్ర కొలువులపై ఆసక్తి ఉండి ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న విద్యార్థులు స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి, గ్రేడ్ డిలో పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే రెండు పోస్టులకూ కలిపి పోటీ పడవచ్చు. ఇందులోని గ్రేడ్ సి పోస్టులు గ్రూప్ - బి నాన్ గెజిటెడ్ విభాగానికి చెందినవి. గ్రేడ్ డి పోస్టులు గ్రూప్ - సి నాన్ గెజిటెడ్ పరిధిలోకి వెళ్తాయి. ఉద్యోగాలకు ఎంపికైనవాళ్లు కేంద్ర మంత్రిత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ కార్యాలయాలతోపాటు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న కేంద్రానికి చెందిన రీజనల్ ఆఫీసుల్లో విధులు నిర్వర్తిస్తారు.

ఉద్యోగంలో చేరినవారు మొదటి నెల నుంచే రూ.35,000 వేతనంతోపాటు ఇతర సౌకర్యాలూ పొందవచ్చు. వీరు శాఖాపరమైన పరీక్షలు, అనుభవం ద్వారా గెజిటెడ్ స్థాయికి చేరుకోవచ్చు. ముందుగా ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. అందువల్ల అభ్యర్థులకు స్టెనోగ్రఫీలో పరిచయం లేనప్పటికీ ఇప్పటి నుంచి రోజూ కొంత సమయం కేటాయించి సాధన చేస్తే సరిపోతుంది. పరీక్ష అనంతరం ఉన్న వ్యవధిని సద్వినియోగ పరచుకుంటే స్టెనోలో అర్హత సాధించవచ్చు.

ఇంటర్ అర్హతతో కేంద్రంలో ఉద్యోగం

ముఖ్య సమాచారం..

ఖాళీలు: 1207

అర్హత: ఇంటర్మీడియట్/ సమాన కోర్సును పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సి పోస్టులకు ఆగస్టు 1, 2023 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 30 ఏళ్లలోపు ఉండాలి. అంటే ఆగస్టు 2, 1993 - ఆగస్టు 1, 2005 లోపు జన్మించినవారు అర్హులు. స్టెనోగ్రాఫర్ గ్రేడ్ డి పోస్టులకు ఆగస్టు 1, 2023 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 27 ఏళ్లలోపు ఉండాలి. ఆగస్టు 2, 1996 - ఆగస్టు 1, 2005 మధ్య జన్మించినవారు అర్హులు. ఈ రెండు పోస్టులకూ ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

దరఖాస్తు ఫీజు: మహిళలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు లేదు. మిగిలినవారికి రూ.వంద

ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు: ఆగస్టు 23

ఆన్‌లైన్ పరీక్షలు: అక్టోబరులో.

పరీక్ష కేంద్రాలు: తెలంగాణలో.. హైదరాబాద్, వరంగల్. ఏపీలో.. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరం, తిరుపతి.

వెబ్‌సైట్: https://ssc.nic.in/

పరీక్ష..

ప్రశ్నపత్రం ఆంగ్లం, హిందీ మాధ్యమాల్లో ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. ఆన్‌లైన్‌లో మొత్తం 200 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో 3 విభాగాల నుంచి 200 ప్రశ్నలు వస్తాయి. వీటిని 2 గంటల్లో పూర్తిచేయాలి. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్‌లో 50 ప్రశ్నలకు 50 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 50 ప్రశ్నలకు 50 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ 100 ప్రశ్నలకు 100 మార్కులు కేటాయించారు. సరైన సమాధానానికి 1 మార్కు, తప్పు సమాధానానికి 1/3 మార్కు తగ్గిస్తారు. పరీక్షలో అర్హత సాధించడానికి జనరల్ అభ్యర్థులు 30 శాతం (60), ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ 25 శాతం (50), ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 20 శాతం (40) మార్కులు పొందాలి.

స్కిల్ టెస్ట్: ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ చూపినవారికి స్కిల్ టెస్టు ఉంటుంది. దీన్ని ఎస్ఎస్‌సీ ప్రాంతీయ కార్యాలయాల్లో నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాలవారికి చెన్నైలో ఉంటుంది. ఇందుకోసం అభ్యర్థులు ఇంగ్లిష్ లేదా హిందీ భాషను ఎంచుకోవచ్చు. అభ్యర్థి ఎంచుకున్న భాషను అనుసరించి 10 నిమిషాలు డిక్టేషన్ ఉంటుంది. గ్రేడ్ సికి దరఖాస్తు చేసుకున్నవారికి నిమిషానికి 100, అదే గ్రేడ్ డి అయితే 80 పదాలను డిక్టేట్ చేస్తారు. దాన్ని వింటూ రాసుకోవాలి. ఈ సమాచారాన్ని కంప్యూటర్‌లో నిర్ణీత వ్యవధిలో టైప్ చేయాలి. ఇంగ్లిష్ ఎంచుకుంటే గ్రేడ్ సి పోస్టులకు 40, గ్రేడ్ డి పోస్టులకు 50 నిమిషాల వ్యవధి ఉంటుంది. అదే హిందీ అయితే గ్రేడ్ సి పోస్టులకు 55, గ్రేడ్ డికు 65 నిమిషాలు కేటాయించారు. స్కిల్ టెస్టులో అర్హత సాధించడం తప్పనిసరి.

నియామకాలు: స్కిల్ టెస్టులో అర్హులైనవారి జాబితా నుంచి ఆన్‌లైన్ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన తుది నియామకాలు చేపడతారు. స్కిల్ టెస్టు మార్కులు తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.

ఇదీ సిలబస్..

ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్: అభ్యర్థి ఆంగ్లాన్ని ఏ విధంగా అర్థం చేసుకుంటున్నారో ప్రశ్నల ద్వారా పరిశీలిస్తారు. పదసంపద, వ్యాకరణం, వాక్యనిర్మాణం, సమానార్థాలు, వ్యతిరేక పదాలు, వాటిని ఉపయోగిస్తున్న తీరు.. మొదలైనవాటిపై ప్రశ్నలుంటాయి. ఆంగ్లంలో రైటింగ్ ఎబిలిటీని పరీక్షిస్తారు. ఎక్కువ మార్కులకోసం 8,9,10, ఇంటర్/ప్లస్2 తరగతుల ఆంగ్ల పాఠ్యపుస్తకాల్లోని వ్యాకరణాంశాలు బాగా చదవాలి. వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.

జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్: ఈ విభాగంలో వెర్బల్, నాన్ వెర్బల్ ప్రశ్నలు ఉంటాయి. ఎనాలజీ, పోలికలు, భేదాలు, స్పేస్ విజువలైజేషన్, సమస్యలు పరిష్కరించడం, అనాలిసిస్, జడ్జ్‌మెంట్, నిర్ణయం తీసుకోవడం, విజువల్ మెమరీ, అబ్జర్వేషన్, రిలేషన్‌షిప్స్, అరిథ్‌మెటికల్ రీజనింగ్, అరిథ్‌మెటికల్ నంబర్ సిరీస్, క్లాసిఫికేషన్, నాన్ వెర్బల్ సిరీస్, ఆబ్‌స్ట్రక్ట్ ఐడియాస్, సింబల్స్, రిలేషన్‌షిప్స్, అరిథ్‌మెటికల్ కాంప్యుటేషన్, ఎనలిటికల్ ఫంక్షన్స్ తదితర విభాగాల్లో ప్రశ్నలు వస్తాయి. గణితంలోని ప్రాథమిక కాంశాలపై పట్టు పెంచుకుని, వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే, తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలకు సమాధానం గుర్తించగలరు.

జనరల్ అవేర్‌నెస్: ఎక్కువ ప్రశ్నలు దైనందిన జీవితంతో ముడిపడే ఉంటాయి. చుట్టూ జరుగుతోన్న సంఘటనలపై అవగాహన ఉన్నవారు సమాధానాలు గుర్తించగలరు. రోజువారీ సంఘటనలే (వర్తమాన వ్యవహారాలు) ప్రశ్నలుగా వస్తాయి. క్రీడలు, భారత్- పొరుగు దేశాలు, చరిత్ర, సంస్కృతి, భూగోళం, ఆర్థిక వ్యవహారాలు, పాలిటీ, భారత రాజ్యాంగం, సైంటిఫిక్ రిసెర్చ్.. మొదలైన అంశాల్లో ప్రశ్నలు ఉంటాయి. వర్తమాన వ్యవహారాల కోసం 2023 జనవరి నుంచి పరీక్ష తేదీ వరకు ముఖ్య సంఘటనలు గుర్తుంచుకోవాలి. పత్రికలు చదువుతున్నప్పుడే ప్రశ్నగా రావడానికి అవకాశం ఉన్నవాటిని నోట్సు రాసుకుంటే.. పరీక్షకు ముందు తక్కువ వ్యవధిలోనే మరోసారి చదువుకోవచ్చు. నియామకాలు, అవార్డులు, బిరుదులు, ఎన్నికలు, పుస్తకాలు-రచయితలు, ప్రముఖుల పర్యటనలు, అంతరిక్ష ప్రయోగాలు.. వీటికి ప్రాధాన్యమివ్వాలి. 8, 9, 10 తరగతుల సైన్స్, సోషల్ పుస్తకాల్లోని ముఖ్యాంశాలు బాగా చదవాలి.

సన్నద్ధత

1. ఈ పరీక్షలో అధిక ప్రాధాన్యం ఇంగ్లిష్‌కు కల్పించారు. సగం మార్కులు ఆ సబ్జెక్టు నుంచే ఉంటాయి. అందువల్ల ఆంగ్లంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
2. ఎక్కువ ప్రశ్నలు ప్రాథమిక కాంశాల నుంచే వస్తాయి కాబట్టి ముందు వాటిపైనే దృష్టి పెట్టాలి. ఆ తర్వాత ప్రతి విభాగంలోనూ అంశాలవారీ వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.
3. పరిమిత పుస్తకాలనే ఎంచుకోవాలి. వాటినే బాగా చదవాలి.
4. గత ప్రశ్నపత్రాలు గమనించాలి. విభాగాలు, అంశాల వారీ.. ఏ తరహాలో ప్రశ్నలు వస్తున్నాయో పరిశీలించి, అందుకు తగ్గ సన్నద్ధత ఉండేలా చూసుకోవాలి.
5. నోటిఫికేషన్‌లో పేర్కొన్న సిలబస్ ప్రకారం చదవాలి. అందులోని అంశాలే సాధన చేయాలి. ఆ పరిధి దాటి ప్రశ్నలు అడగరు.
6. పరీక్షకు ముందు వీలైనన్ని మాక్ టెస్టులు రాయాలి. ఇలా రాస్తున్నప్పుడు సమయ నిబంధనను కచ్చితంగా పాటించాలి.
7. జవాబులను సరిచూసుకుని వెనుకబడిన విభాగాలకు అదనపు సమయం కేటాయించుకోవాలి. తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి.

200 ప్రశ్నలకు 120 నిమిషాల వ్యవధి అంటే ఒక్కో ప్రశ్నకు గరిష్ఠంగా 36 సెకన్ల సమయమే దక్కుతోంది. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ విభాగానికి ఈ వ్యవధి సరిపోకపోవచ్చు. అందువల్ల జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్‌లను వీలైనంత తక్కువ సమయంలో పూర్తిచేస్తేనే ఈ విభాగంలో ఎక్కువ సమస్యలు సాధించడానికి అవకాశముంటుంది. వీలైనన్ని నమూనా ప్రశ్నలు సాధిస్తేనే పరీక్షలో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. కొన్నింటికి జవాబు గుర్తించడానికి ఎక్కువ సమయం అవసరమవుతుంది. వాటిని ఆఖరులో, సమయం మిగిలితేనే ప్రయత్నించాలి.

రుణాత్మక మార్కులు ఉన్నందువల్ల అసలేమాత్రం తెలియని ప్రశ్నలను వదిలేయాలి.

ఇన్నేళ్ల విరామం తర్వాత..

ఎనిమిదో తరగతితో ఆపేశాను. ఇప్పుడు చదువుకోవాలని ఉంది. నా వయసు 33 సంవత్సరాలు. ఏ కోర్సు ఎంచుకుని.. ఎలా చదవాలి? - వి.ఆశారాణి

■ చదువుకు వయసుతో పనిలేదు. ఏ వయసులో అయినా చదువుకోవచ్చు. కాకపోతే, మీరు ఎందుకోసం చదవాలనుకుంటున్నారో తెలుసుకోండి. విజ్ఞానం కోసం, సమాజాన్ని తెలుసుకోవడానికి, పిల్లల్ని బాగా చదివించడానికి, వ్యాపారం కోసం, సమాజంలో హోదా, సమాజ సేవ, చిన్ననాటి కలల్ని నెరవేర్చుకోవడం...ఇలాంటివి ఏమైనా కావొచ్చు. ఏ కారణంతో అయినా సరే, ఈ వయసులో చదువు కొనసాగించాలన్న మీ ఆశయం అభినందనీయం. ముందుగా మీరు పదో తరగతిని ప్రైవేటుగా పరీక్ష రాసే ప్రయత్నం చేయండి. అలా కుదరని పక్షంలో ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి పూర్తి చేయండి. ఇంటర్‌ని కూడా ప్రైవేటుగా కానీ, ఓపెన్ స్కూల్ ద్వారా గాని పూర్తి చేయండి. ఇంకా ఆసక్తి ఉంటే, ఓపెన్ యూనివర్సిటీ లేదా దూరవిద్య ద్వారా డిగ్రీ పూర్తి చేయండి. మీకు బోధన రంగంపై ఆసక్తి ఉంటే ఇంటర్ తరువాత డీఈఈడీ కానీ, డిగ్రీ తరువాత బీఈడీ కానీ చేయవచ్చు. అలా కాకుంటే పదో తరగతి/ ఇంటర్ తరువాత నచ్చిన ఒకేషనల్ కోర్సు చదవండి. ఇంటర్/ డిగ్రీ తరువాత ఉద్యోగం త్వరగా లభించే కంప్యూటర్, టూరిజం, కుకింగ్, ఎంబ్రాయిడరీ, న్యూట్రిషన్, హోమ్ సైన్స్ లాంటి సబ్జెక్టుల్లో సర్టిఫికెట్ /డిప్లొమా కోర్సులు చేయండి. అవకాశం ఉంటే పీజీ కూడా పూర్తి చేసే ప్రయత్నం చేయండి. **- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్**

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

జావా డెవలప్‌మెంట్

సంస్థ: సన్‌బేస్‌డేటా
స్టైపెండ్: నెలకు రూ.30,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 10
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావా, జావాస్క్రిప్ట్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్
☛ internshala.com/i/921074

ఫండ్ రైజింగ్

సంస్థ: తారే జమీన్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 12
అర్హతలు: ఫండ్ రైజింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/dd15d7

గుంటూరు, హైదరాబాద్, విజయవాడలలో

మెడికల్ డివైజ్ సేల్స్

సంస్థ: లైట్‌మెడ్ ఇండియా
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 11
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, సేల్స్
☛ internshala.com/i/77f9ff

ప్రీ సేల్స్

సంస్థ: సేల్స్ ఏంజిల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 17
అర్హతలు: సేల్స్, సేల్స్‌ఫోర్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b3b6d1

యూనిటీ డెవలప్‌మెంట్

సంస్థ: సన్‌బేస్‌డేటా
స్టైపెండ్: నెలకు రూ.30,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 16
అర్హతలు: యూనిటీ 3డి నైపుణ్యం
☛ internshala.com/i/8ccb9a

నాసాలో కొలువు కొట్టాడు!

అంతరిక్ష పరిశోధనలంటే అందరికీ సాధ్యం కాదు అనుకుంటారు.. కానీ స్థిరమైన లక్ష్యంతో ముందుకెళ్తే అత్యుత్తమ పరిశోధన సంస్థల్లోనూ అడుగుపెట్టవచ్చని నిరూపించాడీ కడప కుర్రాడు. ఏకంగా అమెరికాలోని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా)లో ఉద్యోగం సంపాదించాడు నర్రాపుల హర్షవర్ధన్‌రెడ్డి. మరి ఇదెలా సాధించాడో తన మాటల్లోనే..

మా నాన్న కడపలో చిన్న చిన్న ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు చేసేవారు. అమ్మ కూడా ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయిని. పదోతరగతి వరకూ అక్కడే చదువుకున్నాను. చిన్నప్పుడు అంతగా మంచి మార్కులు వచ్చేవి కాదు. కానీ హైస్కూల్‌కు వెళ్లాక ఒక పరీక్షలో చాలా బాగా మార్కులొచ్చాయి. అప్పుడు భలే సంతోషం కలిగింది. మంచి స్కోర్లు సాధిస్తే ఆ కిక్ ఎలా ఉంటుందో అప్పుడే తెలిసింది. ఇక అప్పటి నుంచి ఎప్పుడూ బాగా చదివేవాడిని. పదిలో 558 మార్కులు వచ్చాయి. ఇంట్లో అందరూ చాలా సంతోషించారు. అమ్మ మరీ సంబరపడింది. తనకెప్పుడూ నేనూ, తమ్ముడూ పెద్దస్థాయిలో ఉండాలని కోరిక. అదే పట్టుదల నాలోనూ నింపింది. అప్పటివరకూ ఎప్పుడూ మా జిల్లా దాటకపోయినా ఐఐటీ ఎంట్రన్స్ కోచింగ్ హైదరాబాద్‌లో బాగుంటుందనే ఉద్దేశంతో ఇంటర్ కోసం అక్కడికి పంపించారు.

మార్కులే ధైర్యమిచ్చాయి

ఇంటర్మీడియట్ అమీన్‌పూర్ శ్రీచైతన్యలో చేరాను. జాయిన్ అయితే అయ్యాను కానీ చాలా బెంగగా ఉండేది. ఎప్పుడూ అమ్మానాన్నలకు అంత దూరంగా ఉండింది లేదు. అక్కడి పిల్లలంతా పెద్దపెద్ద స్కూళ్ల నుంచి చదువుకుని, మంచి బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చినవారు ఉండేవారు. వాళ్లలో కలవడానికి ఇబ్బంది పడేవాడిని. కానీ మళ్లీ నాకు వచ్చిన మార్కులే నాకు ధైర్యాన్నిచ్చేవి. అలా అక్కడ బాగా కుదురుకున్నా. ఇంటర్‌లో 967 మార్కులు వచ్చాయి. బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ ఐఐటీ గౌహతిలో చేరాను. అక్కడ కూడా అస్సలు తెలియని ప్రదేశం కావడం, భాష రాకపోవడంతో కొత్తలో కొంచెం ఇబ్బంది పడ్డాను. కానీ తర్వాత సర్దుకుని పూర్తిగా చదువుకోవడం మీద ఏకాగ్రత పెట్టాను. అక్కడ ఉన్నప్పుడే రిసెర్చ్ మీద ఆసక్తి కలిగింది. ప్రొఫెసర్లతో కలిసి వివిధ అంశాలపై పరిశోధన చేసేవాడిని. రెండేళ్లపాటు అక్కడే రిసెర్చ్ చేస్తూ ఉండిపోయా.

ఆ తర్వాత ఎంఐటీఏసీఎస్ (మైటాక్స్) అనే ప్రోగ్రామ్ ద్వారా మూడు నెలల సమ్మర్ ఇంటర్న్‌షిప్ కోసం కెనడా వెళ్లే అవకాశం వచ్చింది. ఆ సమయంలో పీహెచ్‌డీ చేయాలనే ఆలోచన కలిగింది. ఆ ఇంటర్న్‌షిప్ తర్వాత ఇండియా వచ్చి గుజరాత్‌లో ఓ ప్రైవేటు ఉద్యోగంలో చేరా. అక్కడ నుంచే వివిధ యూనివర్సిటీలకు పీహెచ్‌డీ కోసం దరఖాస్తు చేసేవాడిని. దాని తర్వాత ఐఐటీ హైదరాబాద్‌లో జూనియర్ రిసెర్చ్ ఫెలోగా మరో ఏడాది పనిచేశాను. అక్కడి ప్రొఫెసర్లతో కలిసి కొన్ని రిసెర్చ్ పేపర్లు రాశాను. అప్పటికే నేను దరఖాస్తు చేసిన చాలా యూనివర్సిటీల నుంచి పీహెచ్‌డీ అడ్మిషన్ దొరికింది. వాటిలో నేను కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చేరాను. 2017 నుంచి అమెరికాలోనే ఉన్నా.

నాలుగ్గంటల ముఖాముఖీ

పీహెచ్‌డీ అవుతున్నప్పుడు అక్కడి ల్యాబ్స్‌లో పరిశోధనలు చేస్తూ ఉండేవాడిని. ఆ ల్యాబ్స్‌కి కావాల్సిన ఫండింగ్ అంతా 'నాసా' ఇచ్చేది. అలా అక్కడ పరిచయాలు ఏర్పడ్డాయి. నాసాలో ఇంజినీర్లు కావాలని ప్రకటన వెలువడినప్పుడు వారి ద్వారానే దరఖాస్తు చేశాను. ఇంటర్వ్యూలో ముందుగా మన సబ్జెక్టు, దాని వివరాలపై అరగంటపాటు ప్రెజెంటేషన్ ఇవ్వాలి. తర్వాత ఒకొక్క ఇంటర్వ్యూయర్‌తో గంటపాటు మొత్తం నాలుగు గంటలు ముఖాముఖీ సాగింది. రకరకాలుగా ప్రశ్నించారు. తర్వాత రెండునెలల్లో ఆఫర్ లెటర్ వచ్చింది. మూడు వారాల క్రితం ఉద్యోగంలో చేరాను. ప్రస్తుతానికి ఏడాదికి లక్ష డాలర్ల ప్యాకేజీ నాది.

నాసాలో జెట్ ప్రొపల్షన్ ల్యాబ్ (జేపీఎల్)లో 'స్టార్ షేడ్' అనే ప్రాజెక్టులో పని చేస్తున్నాను. వివిధ నక్షత్రాలను పరిశీలించినప్పుడు వాటి కాంతి వల్ల అవి భూమ్మీద ఉన్న మనకంటికి నేరుగా కనిపించవు. అలాకాకుండా అవి కనిపించేలా చేసేందుకు శాటిలైట్స్‌ను అభివృద్ధి చేస్తున్న ప్రాజెక్టు ఇది. దీని ద్వారా విశ్వంలో మనకు తెలియని ఎన్నో విషయాలను కొత్తగా తెలుసుకునే అవకాశం లభిస్తుంది

పరిశోధన వైపు రావాలి..

స్పేస్ రిసెర్చ్ అంటే అచ్చంగా అంతరిక్షం గురించే అనుకుంటారు. కానీ ఏ సంస్థకైనా అన్ని రకాలైన ఇంజినీర్లు కావాలి. మెకానికల్, ఐటీ.. ఇలా అన్ని విభాగాల ఇంజినీర్లు అవసరమవుతారు. ఏ విద్యార్థి అయినా ఏ స్థాయిలో ఆ స్థాయికి తగినట్టు కష్టపడాలి. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీ మారిపోతోంది, కొత్త అవకాశాలు వస్తున్నాయి. వీటి గురించి అవగాహన పెంచుకోవాలి. విద్యార్థులు పరిశోధన వైపు రావాలి. ఇవి వ్యక్తిగతంగా కెరియర్‌కే కాదు, దేశానికీ మేలు చేస్తాయి. అభివృద్ధి బాటలో నడిపిస్తాయి.

ముఖ్యంగా గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఉన్నప్పుడు ఇంకా జాగ్రత్తగా కెరియర్‌ను ప్లాన్ చేసుకోవాలి. చిన్నచిన్న ఉద్యోగాలతో సంతృప్తి చెందకూడదు. ఇప్పుడు దాదాపు అందరి దగ్గరా ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉంటోంది. దాన్ని తెలివిగా ఉపయోగించుకోవాలి. చదువుకునే సమయంలో కొన్ని చోట్ల ఇబ్బందులు, ఎదురుదెబ్బలు తప్పవు. కానీ ఏకాగ్రత కోల్పోకుండా స్థిరంగా ఉండాలి. మన సమర్థతను రుజువు చేయడానికి వ్యవస్థ నిర్ణయించిన మార్కులనే. అందుకే వాటి విషయంలో రాజీ పడకూడదు. శారీరకంగానూ మానసికంగానూ ఆరోగ్యంగా ఉండాలి. వీలైనంతగా గేమ్స్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో పాలుపంచుకోవాలి.

సైన్స్ ప్రోగ్రామ్స్ గురించి తెలుసుకోవాలనుకునే విద్యార్థులు గూగుల్‌లో నా పూర్తి పేరు టైప్ చేస్తే నా లింక్డిన్ ప్రొఫైల్ వస్తుంది. కావాలంటే నన్ను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

తిరుపతి స్విమ్స్‌లో పీజీ కోర్సులు

తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) పీజీ కోర్సుల్లో ప్రవేశానికి ఆంధ్రప్రదేశ్/ తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- ఎంఎస్సీ (నర్సింగ్): 33 సీట్లు
- మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ (ఎంపీటీ): 27 సీట్లు
- ఎంఎస్సీ ఎకోకార్డియోగ్రఫీ: 1 సీటు
- ఎంఎస్సీ కార్డియాక్ కాథెటరైజేషన్ ఇంటర్వెన్షన్ టెక్నాలజీ: 1 సీటు
- ఎంఎస్సీ డయాలసిస్ టెక్నాలజీ: 2 సీట్లు
- ఎంఎస్సీ కార్డియో-పల్మనరీ పెర్ఫ్యూజన్ టెక్నాలజీ: 2 సీట్లు
- ఎంఎస్సీ క్లినికల్ ఫైరాలజీ: 2 సీట్లు
- పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ రికార్డ్ సైన్స్: 9 సీట్లు
- పోస్ట్ బేసిక్ డిప్లొమా ఇన్ నర్సింగ్ ప్రోగ్రామ్స్: 18 సీట్లు

కోర్సు వ్యవధి: రెండేళ్లు. పోస్ట్ బేసిక్ డిప్లొమా ఇన్ నర్సింగ్ ప్రోగ్రామ్ మాత్రం ఏడాది.

అర్హత: సంబంధిత విభాగంలో బీఎస్సీ.

ఎంపిక: పోస్ట్ బేసిక్ డిప్లొమా ప్రోగ్రామ్‌కు బీఎస్సీ నర్సింగ్ కోర్సు అకడమిక్ మెరిట్ ఆధారంగా సీటు కేటాయిస్తారు. మిగిలిన కోర్సులకు ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: ఓసీ, బీసీలకు రూ.5,900; ఎస్సీ, ఎస్టీలకు రూ.4,956.

దరఖాస్తుకు చివరి తేదీ: 11-08-2023.

ప్రవేశపరీక్ష (పోస్ట్ బేసిక్ డిప్లొమా మినహా): 18-08-2023.

వెబ్‌సైట్: https://svimstpt.ap.nic.in/

ఆర్ఐఎంసీలో ఎనిమిదో తరగతి ప్రవేశాలు

భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన ఉత్తరాఖండ్ రాష్ట్రం దెహ్రాదూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీ (ఆర్ఐఎంసీ)లో జులై- 2024 టర్మ్ ఎనిమిదో తరగతి ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ బాల బాలికల నుంచి ఏపీపీఎస్సీ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాల నుంచి 2024 జులై నాటికి ఏడో తరగతి చదువుతున్న లేదా ఏడో తరగతి ఉత్తీర్ణులైనవారు

వయసు: 01.07.2024 నాటికి పదకొండున్నర ఏళ్లకు తగ్గకుండా పదమూడేళ్లకు మించకుండా ఉండాలి. 02.07.2011 - 01.01.2013 మధ్య జన్మించి ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష, వైవా వోస్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.600, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులు రూ.555 చెల్లించాలి.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా. దరఖాస్తు ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ఆర్ఐఎంసీ పంపిన దరఖాస్తు ఫారం నింపి అవసరమైన ధ్రువపత్రాలు జతచేసి 'అసిస్టెంట్ సెక్రటరీ (ఎగ్జామ్స్), ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్, న్యూ హెడ్స్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్స్ బిల్డింగ్, రెండో అంతస్తు, ఆర్టీఏ కార్యాలయం దగ్గర, ఎంజీ రోడ్డు, విజయవాడ' చిరునామాకు పంపించాలి.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** 15.10.2023.
- **పరీక్ష తేదీ:** 02-12-2023.

వెబ్‌సైట్: https://psc.ap.gov.in/(S(wjzrxpqmlzn-wobpm5rjgnw0d))/Default.aspx

నెహ్రూ గ్రామభారతి వర్సిటీలో పీహెచ్‌డీ

ప్రయాగ్‌రాజ్‌లోని డీమ్డ్ టుబీ యూనివర్సిటీ- నెహ్రూ గ్రామభారతి పీహెచ్‌డీ ప్రోగ్రామ్ (ఫుల్ టైమ్/ పార్ట్ టైమ్) లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

విభాగాలు: ఎకనామిక్స్, జాగ్రఫీ, సోషియాలజీ, సంస్కృతం, పొలిటికల్ సైన్స్, ఫిలాసఫీ, హోమ్ సైన్స్, హిందీ, ఎడ్యుకేషన్, కంప్యూటర్ అప్లికేషన్, బోటనీ, జువాలజీ, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ

అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.2500.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 21-08-2023.

వెబ్‌సైట్: https://ngbv.ac.in/cret.php

వాక్ ఇన్స్

నార్మ్, హైదరాబాద్‌లో ప్రాజెక్ట్ పోస్టులు

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్- నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ మేనేజ్‌మెంట్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ప్రాజెక్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. రిసెర్చ్ అసోసియేట్: 01
2. సీనియర్ రిసెర్చ్ ఫెలో: 01
3. యంగ్ ప్రొఫెషనల్-2: 05

మొత్తం పోస్టులు: 07.

అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం ఉండాలి.

వయసు: రిసెర్చ్ అసోసియేట్ ఖాళీ